విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 18 సెప్టెంబరు 2025 8 పేజీలు

దొరికినంత దోచుకోవటమే..

- ల్యాబ్‌ల నుంచే తప్పుడు నివేదికలు
- వాటిని చూపి రోగులకు బెదిరింపులు
- బయట పరీక్షించడంతో వాస్తవాలు వెల్లడి
- జాయ్ ఆస్పత్రిల్లో ప్లేట్‌లెట్ల దందా

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలులోని ఓ ప్రముఖ వైద్యశాలలో అడ్డగోలు దందా సాగుతోంది. తప్పుడు ల్యాబ్ నివేదికలతో రోగులను భయభ్రాంతులకు గురిచేసి సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అనుమానం వచ్చి బయట వైద్యపరీక్షలు నిర్వహించడంతో తప్పుడు నివేదికల భాగోతం బయటపడింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలుకు చెందిన ఓ విద్యార్థిని ఇటీవల జ్వరంతో జాయ్ వైద్యశాలకు వచ్చింది. వివిధ పరీక్షల అనంతరం ఆమెకు మందులు ఇచ్చారు. తిరిగి ఆ విద్యార్థిని హాస్టల్ చేర్చడం కోసం ఆ విద్యార్థిని తండ్రి మరోమారు వైద్యశాలకు తీసుకొచ్చారు. దీంతో వైద్యురాలు తిరిగి రక్తపరీక్ష సూచించారు. అక్కడ రక్తపరీక్ష చేయించగా, ప్లేట్లెట్ కౌంట్ తక్కవగా వచ్చింది. పాప హుషారుగా ఉన్నా ప్లేట్లెట్లు తగ్గడంపై విద్యార్థి తండ్రికి అనుమానం వచ్చింది. పాపకు మరోచోట రక్తపరీక్ష చేయించగా రక్తకణాలు సక్రమంగానే ఉన్నట్లు నివేదిక వచ్చింది. దీంతో ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన ప్రశ్నించారు. ఇలా తప్పుడు నివేదికలు ఎలా ఇస్తారని ప్రశ్నించడంతో ముందుగా వారు సమర్థించుకొనే ప్రయత్నం చేశారు. బయట ల్యాబ్లో పరీక్ష నివేదికలు చూపగా వారు తటపటాయించి

మిగతా 2 లో ...

వదిలేదే..లేదు

- భార్యపై భర్త అమానుష దాడి ఘటనలో ఇద్దరి అరెస్ట్..
- కుటుంబ సభ్యుల కోసం గాలింపు
- ఘటన తెలిసిన వెంటనే రంగంలోకి పోలీసులు
- బాధిత మహిళను వైద్యశాలకు స్వయంగా తరలింపు
- మహిళలు పిల్లలపై దాడులు సహించేది లేదు
- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - తర్లుపాడు : తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు గ్రామం ఎస్టి కాలనీకి చెందిన గురునాథం భాగ్యలక్ష్మి అనే మహిళపై భర్త బాలాజీ దాడి చేసిన ఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు తక్షణం స్పందించినట్లు తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. ఒంగోలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం సమాచారం అందుకున్న వెంటనే దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు సంఘటన ప్రదేశానికి వెళ్లి బాధితురాలిని

మిగతా 2 లో ...

బాపట్ల బీచ్ ఫెస్టివల్స్

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బాపట్ల: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఈ నెల 26,27,28 తేదీల్లో బాపట్ల సూర్యలంక బీచ్‌లో మూడు రోజులు పాటు జరిగే బీచ్ ఫెస్టివల్‌కు సంబంధించి గోడ ప్రతులను అమరావతి సచివాలయంలో బుధవారం ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రి కొల్లు రవీంద్ర తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష నిర్వహించారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లు సముద్ర తీరంలో ప్రజల కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మూడు రోజులు పాటు నిర్వాహణ ఉండాలని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు కొండయ్య యాదవ్, వేగేశన నరేంద్ర వర్మ, ఏలూరి సాంబ శివరావు, నక్క ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో సినీనటి
'పాయల్ రాజ్ పుత్'హల్ చల్
2 లో..

ఒంగోలులో కుండపోత వర్షం

- రోడ్లన్నీ జలమయం
- ట్రాఫిక్‌కు అంతరాయం
- ఇబ్బంది పడ్డ విద్యార్థులు, ఉద్యోగులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలులో బుధవారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు కురిసిన భారీ వర్షానికి ఒంగోలు నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగునీరు, వర్షపునీరు బయటకు పోయే వీలు లేకపోవడంతో నీళ్లన్ని రోడ్లమీద నిలిచిపోయాయి. ముఖ్యంగా కర్నూలురోడ్డులోని ఆర్టీసి బస్టాండ్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు మోకాళ్ల లోతులో నీళ్లు రోడ్లమీదనే నిలిచిపోవడంతో అటు వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు కురిసిన వర్షానికి స్కూల్‌కు వెళ్లే విద్యార్థినీ, విద్యార్థులు, ఆఫీసుకు వెళ్లే ఉద్యోగులు బయటకు వచ్చేంత వీలు లేకుండా ఉండటంతో వర్షంతో ఇబ్బంది పడ్డారు. ఒంగోలుతో పాటు కొత్తపట్నం, మద్దిపాడు, నాగులుప్పలపాడు, సంతనూతలపాడు, టంగుటూరు చుట్టుపక్క మండలాల్లో కూడా భారీ వర్షపాతం నమోదైంది. ఉదయం 9 తరువాత వర్షం నిలిచిన వెంటనే ఎండ తీవ్రత కూడా ఎక్కువగా నమోదైంది. ఉదయం వర్షం, మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో అటు ఎండకు, ఇటు వర్షానికి ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా ఒంగోలు నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. వర్షపునీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఒంగోలు నగరాన్ని పట్టి పీడిస్తున్న పోతురాజు కాలువ నిర్మాణ పనులు సక్రమంగా చేపట్టకపోవడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఎప్పటికప్పుడు పోతురాజుకాలువను పూడికతీతతో కాకుండా పర్మినెంట్‌గా కాలువ విస్తరణ చేసి పూడికతీత పనులు చేపడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం కాదని అటు అధికారులు ఇటు రాజకీయ నాయకులు పదేపదే చెబుతున్నప్పటికీ ఆ పనులను మాత్రం చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా ఒంగోలు నగరంలో చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీళ్లు నిలబడి మురుగునీరు ఇళ్లముందుకు చేరి నగరమంతా మురికి కూపంగా తయారవుతుంది.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజా బాబుని ప్రకాశం భవనంలో ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు.

కలెక్టర్‌కు 'బూచేపల్లి' అభినందనలు

ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు మరియు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.

-విశాలాంధ్ర, చీమకుర్తి:

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "నిరసన వారం" కార్యక్రమంలో భాగంగా చివరి రోజు గౌరవ ముఖ్యమంత్రి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ మెయిల్ సందేశాలు పంపించే కార్యక్రమంలో సియస్‌పురం ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా , ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డీఏ బకాయిలు ఏవి విడుదల కాలేదని, ఆర్థికపరమైన సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకుపోయాయని, ఉద్యోగ ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి పెండింగ్‌లో ఉన్న 4 డీఏ లను తక్షణమే విడుదల చేయాలనీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పున రుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, 30శాతం ఐ ఆర్ ప్రకటించాలని, పిఆర్‌సి కమిటీను వెంటనే నియామకం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె ఎస్ ఆనంద్ బాబు, దండే శ్రీనివాసులు, డి.సుబ్బరాయుడు, కె చెన్నయ్య, జి రామక్రిష్ణ, యన్ గాంధీ, గండి సురేష్, బత్తుల రవీంద్ర పాల్గొన్నారు.

దొరికినంత దోచుకోవటమే

(మొదటిపేజీ తరువాయి)

తమ కంప్యూటర్లో సాంకేతిక లోపం వచ్చిందని సమాధానం చెప్పారు. తర్వాత వాళ్ల ల్యాబ్ లోనే పరీక్షించగా అన్ని సక్రమంగానే ఉన్నాయని వాళ్ళు వివరించారు. దీంతో ఆగ్రహించిన సదరు విద్యార్థి తండ్రి ఈ విషయాన్ని సోషల్మీడియాలో పెట్టడంతో అది వైరల్ అయ్యింది. ఇప్పటికైనా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఈ దందాపై దృష్టిసారించి మరొకరికి ఇలా జరగకుండా చూడాలని ఆయన కోరుతున్నారు.

వదిలేదే..లేదు

(మొదటిపేజీ తరువాయి)

పరామర్శించి, సదరు మహిళను హుటాహుటిన వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం అయినట్లు తెలిపారు. గురునాథం భాగ్యలక్ష్మి కలుజువ్వలపాడు గ్రామములోని బేకరీ నందు పనిచేస్తున్నట్లు తెలిపారు. గురునాథం బాలాజీకి మద్యం తాగే అలవాటు ఉన్నట్లు, గురునాథం భాగ్యలక్ష్మిని అనుమానిస్తున్నట్లు ఈనెల 13వ తేదీన రాత్రి సుమారు 9:30 సమయంలో గురునాథం భాగ్యలక్ష్మి కలుజువ్వలపాడు గ్రామములోని బేకరీలో పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా, మార్గ మధ్యలో గురునాథం భాగ్యలక్ష్మి భర్త బాలాజీ, అతని కుటుంబ సభ్యులు కలిసి ఆమెను ఇంటికి తీసుకువెళ్లి, చేతులు కట్టేసి, బెల్ట్‌తో వీపుపై కొట్టి, కాళ్లతో, చేతులతో కొట్టినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి ఘటనకు కారణమైన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారని, మిగతా కుటుంబ సభ్యుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : పట్టణ మున్సిపల్ పరిధిలో నాలుగు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ కాక విద్యార్థులు బోధనకు దూరం అవుతున్నారని, కావున ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కే. ఎర్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో ఒక్కొక్క పాఠశాలలో 250 పైన ఉన్న విద్యార్థులు తెలుగు, హిందీ ఇంగ్లీష్ భాషలను బోధించటానికి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాన్ని కల్పించాలని, మున్సిపల్ పాఠశాలలో సుందరయ్య కాలనీ, రాజ్యలక్ష్మి నగర్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని, విద్యార్థులు రేకుల షెడ్లలో ధమనీయంగా విద్యను నేర్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుందరయ్య కాలనీలో బెచ్చల గోడల మధ్య విద్యార్థుల బోధన జరుగుతుందని, కావున వెంటనే ప్రభుత్వము ఆ పాఠశాలలకు పక్కా భవనాలను నిర్మించాలని ఆయన కోరారు. ఈ విషయాలన్నీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని ఎస్ టి యు జిల్లా అధ్యక్షు కె.ఎర్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ శాఖ బాధ్యులు ఎం విజయ శేఖర్, జొన్నలగడ్డ రాంబాబు, ముద్దా వెంకటేశ్వర్లు, పి రమేష్, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో సినీనటి 'పాయల్ రాజ్ పుత్'హల్ చల్

- లాట్ మొబైల్ నూతన స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర- ఒంగోలు : ప్రముఖ సినీ నటి పాయల్ రాజ్ పుత్ బుధవారం ఒంగోలులో హల్ చల్ చేశారు. ఒంగోలులో నూతనంగా ఏర్పాటు చేసిన లాట్ మొబైల్స్ నూతన స్టోర్ ను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్కీ గాల్లో రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ వాషింగ్ మెషిన్ రిఫ్రిజిరేటర్, ఏసి, స్మార్ట్ టీవీ, స్మార్ట్ ఫోన్ గెలుచుకునే అవకాశం లాట్ మొబైల్స్ కస్టమర్‌కి లభిస్తుందని తెలిపారు. మొబైల్ కొనుగోలుపై రూ. పదివేల విలువగల మొబైల్ ప్రొడక్షన్ తో పాటుగా పది శాతం వరకు ఇంట్రెస్ట్ క్యాష్ బ్యాక్ మరియు రూ. 6,999 విలువగల స్మార్ట్ కాలింగ్ వాచీ లేదా రూ. 1,999 విలువగల ఈరి బర్డ్స్ కూడా ఉచితంగా ఇస్తున్నామని సంస్థ డైరెక్టర్ శ్రీమతి ఎమ్ సుప్రజ తెలిపారు. జీరో డౌన్ పేమెంట్ ఫైనాన్స్ స్కీమ్స్, లాట్ మొబైల్ స్టోర్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని, ఒంగోలు కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు లాట్ మొబైల్స్ సంస్థ డైరెక్టర్ ఎం అఖిల్ పేర్కొన్నారు.

ఒరుగంటి పద్మకు 'దద్దాల' పరామర్శ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కొడుకును కోల్పోయిన బాధలో ఉన్న పామూరు పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలు ఒరుగంటి పద్మను కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ గద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజుభార్గవి బుధవారం సాయంత్రం పరామర్శించి, ఓదార్చి మనో ధైర్యంగా ఉండాలని సూచించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులు గాయకవాడ సుభాషిణి, పందిటి వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

జగన్‌ను కలసిన చిట్యాల

విశాలాంధ్ర - కనిగిరి : బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ఢిల్లీ లో ఐటీ వింగ్ చేపట్టి విజయవంతం చేసిన "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమంపై వివరించిన స్టేట్ ఐటీ వింగ్ అధ్యక్షుడు సునీల్ రెడ్డి మరియు స్టేట్ ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డిలు జగన్మోహన్ రెడ్డిని కలిసి రాబోయే రోజుల్లో చేపట్టవలసిన పలు కార్యక్రమాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వ వైద్యశాలలో ఎమ్మెల్యే కందుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మార్కాపురం : ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని వార్డుల్లో ఉన్న పేషెంట్లను పలకరించి వారికి అందుతున్న చికిత్స గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వైద్యం ఏ రకంగా చేస్తున్నారు, మంచి మందులు అందజేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే హాస్పిటల్ పరిశుభ్రత గురించి వాకాబు చేశారు. గత సోమవారం రాత్రి తర్లుపాడు మండలం కలుజువ్వల పాడు గ్రామంలో కట్టుకున్న భార్య ను భర్త, అత్త లు కలసి క్రూరంగా హింసించిన ఘటనలో తీవ్ర గాయాలై చికిత్స నిమిత్తం వైద్యశాలలో చేరిన బాధితురాలిని ఆయన పరామర్శించి, ధైర్యం చెప్పడమే గాక ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మీడియాతో మాట్లాడుతూ హాస్పటల్లో సదుపాయాలు ఏ రకంగా ఉన్నాయో తెలుసుకోవడానికి ఆకస్మికంగా వచ్చానని, హాస్పటల్లో ఓపిల సంఖ్య పెరిగిందని, అంబులెన్స్ కొరత ఉందని, ఆర్వో ప్లాంట్, అల్ట్రా సౌండ్ మిషన్, సిటీ స్కాన్ మిషన్, ఎంఆర్ఐ స్కాన్ మిషన్ కొరత ఉందన్నారు. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయడానికి తనవంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయటం లేదు ?

- సర్వసభ్య సమావేశంలో జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ ఆగ్రహం
- వాడిగా వేడిగా చర్చ

విశాలాంధ్ర - తాళ్లూరు: మూడు నెలలుగా మంచి నీటి ట్యాంకులు శుభ్రం చెయ్యకుండా మంచి నీరు ఎలా వదులు తున్నారని జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి ప్రశ్నించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనవాస రావు మాట్లాడూతూ ప్రభుత్వం అభివృద్ధి , సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పిన హామిలే కాకుండా చెప్పనవి కూడ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని అధికారులు కూడ సహకరించి ప్రభుత్వానికి , ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామాలలో నివాసాల స్థలాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు కొలుస్తూ తప్పుల తడకగా విస్తీర్ణాలు చెబుతున్నారని అందుకు గ్రామాలలో ఇరుగు పొరుగు మధ్య తగాదాలు వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన ఉదాహరణతో వివరించారు. తహసీల్దార్ రమణా రావు చొరవ తీసుకుని విలేజ్ సర్వేయర్లతో విస్తీర్ణాలు కొలిపించాలని కోరారు.

ఆర్ డబ్యు ఎస్ ఎఈ వాలి తమ శాఖకు సంబంధించి పురోగతి వివరించు సమయంలో మంచినీరు పలు గ్రామాలకు సక్రమంగా రావటం లేదని మల్కాపురం సర్పంచి వలి ప్రశ్నించారు. తాళ్లూరుకు నెలకు 15 రోజులుగా ఎందుకు మంచి నీరు రావటం లేదని, అసలు ట్యాంకులు ఎన్ని రోజులకు ఒక సారి శుభ్రం చేస్తున్నారని జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి ప్రశ్నించారు. నెలకు ఒక సారి చెయ్యాలని కాని మూడు నెలలుగా శుభ్రం చేయ్యలేదని ఎఈ చెప్పారు. శుభ్రం చెయ్యని ట్యాంకులలో మంచినీరు ఎలా అందిస్తారని , బ్లీచింగ్ కలిపినా రావటం లేదని , స్థానిక పంచాయితీ ఇతర సిబ్బంది ట్యాంకులలో కలుపుకునేలా చూస్తామని ఎఈ చెప్పటం పై అభ్యంతరం చెప్పారు. అసలు బ్లీచింగ్ సక్రమంగా కలుపక పోవటం, మంచి నీటి సరఫరా తీవ్ర అంతరాయం , పనిచేసే సిబ్బందికి 8 నెలలుగా జీతాలు అందజేయక పోవటం , ఎఈ మండలంలో గ్రీవెన్స్ సెల్‌కి సైతం రాక పోవటం, అసలు విధులకు సక్రమంగా హాజరు కాక పోవటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు కొండేపి నియోజకవర్గం లోని టంగుటూరు మండలంలోని బస్టాండ్ సెంటర్లో మండల కన్వీనర్ తొట్టెంపూడి పెద్ద ఆదినారాయణ రావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణు మాల బాలకోటయ్య, మోహన్ రావు, ఎస్ మోహన్‌రావు, ఎస్కే వలి, కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బత్తిని వెంకటరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-టంగుటూరు : బిజెపి కొండేపి నియోజకవర్గం ఇంచార్జ్ మెడిసిల బాలకోటయ్య బుధవారం జిల్లా కలెక్టర్ రాజాబాబును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మీలాంటి వారు మా జిల్లాకు కలెక్టర్‌గా రావటం అభినందనీయమని బిజెపి నాయకులు అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ మాట్లాడుతూ నా వంతుగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

నేడు తాళ్లూరులో ప్రత్యేక వైద్యశిబిరం

విశాలాంధ్ర - తాళ్లూరు: స్వస్తి నారీ సశక్తి పరివార్ కార్యక్రమంలో బాగంగా గురువారం తాళ్లూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరధిలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించబడునని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మహిళలు ఈ శిబిరంలో పాల్గొని స్కీనింగ్, రక్తపోటు, మధు మేహం, క్యాన్సర్ వ్యాధులను ముందుగానే గుర్తించటంతో పాటు 9 రకాల పరీక్షలు చేయబడునని చెప్పారు. సచివాలయాల పరధిలోని ప్రతి గ్రామంలో సంబంధిత కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. మహిళలు ఈ శిబిరాన్ని ఉపయోగించు కోవాలని వైద్యాధికారి ఒక ప్రకటనలో కోరారు.

ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వటంపేదీ ..

ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి

విశాలాంధ్ర-దొనకొండ: గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలు, సమావేశాలపై ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన బుధవారం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం మారటంతో వైసీపీ మద్దతు సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు గ్రామాల్లో జరుగుతున్న ఆయా కార్యక్రమాలపై ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదని, ఇది సరి కాదన్నారు. గత సమావేశంలో వచ్చిన సమస్యలపై పరిష్కారాలు అంతంత మాత్రంగానే ఉందని, ప్రజా సమస్యలు పరిష్కరించేలా అధికారులు పని చేయాలంటూ తెలిపారు. పీయం ఆదర్శ గ్రామ యోజన పథకంలో మల్లంపేట, భూమనపల్లి, కొచ్చెర్లకోట, ఎన్‌ఎన్‌పల్లి, వివిపురం గ్రామాలు ఎంపికయ్యాయని, ఒక్కో గ్రామంలో రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్‌ఎండి దావూద్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 70 మంది టీచర్ల కొరత ఉందని, నూతన డీఎస్సీలో ఆ కొరత కొద్దిమేర తీరుతుందని ఆశిస్తున్నట్లు ఎంఈఓ సాంబశివరావు తెలిపారు. సోలార్ విద్యుత్‌ను ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలంటూ ఏఈ నాగూర్ తెలిపారు. అరబస్తాన్, యర్రబాలెం గ్రామాల్లో లో వోల్టేజీ సమస్య ఉందంటూ కోఆప్షన్ షేక్.గఫార్, ఎంపీటీసీ తాల్లూరి లక్ష్మీ తెలుపగా మొత్తం 3 నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తున్నామని, సమస్య పరిష్కారం అవుతుందంటూ ఏఈ చెప్పారు.

పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు అన్నారు. బృందావనం తండా(పులిపాడు రైతు సేవా కేంద్రంలో సర్పంచ్ లక్ష్మీ బాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన2025 కింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటల్లో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తిరుమల రావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తరపున వచ్చే పథకాలైన విత్తన సరఫరా, క్రాఫ్ ఇన్సూరెన్స్, పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదలైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వధూవరులకు ఆశీర్వదించిన ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని రామాపురం గ్రామ వైసీపీ కార్యకర్త మురికిపూడి దావీదు, మరియమ్మ కుమారుడు సాల్మన్ వివాహానికి దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కటారు కొండయ్యను పరామర్శించి, ధైర్యం వహించి త్వరగా కోలుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, నాయకులు గొంగటి మహేష్‌రెడ్డి, కాలూరి అజయ్ రమణ, గుంటు పోలయ్య, ఇండ్ల శ్రీనివాసరావు, బండారు రాజు, కసిబిసి నాగరాజు, తాల్లూరి నగేష్, తమ్మనేని సుబ్బారెడ్డి, గొంగటి పోలిరెడ్డి, వడ్లమూడి బుజ్జి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్ తదితరులున్నారు.

ఎంపీ మాగుంటకు ప్రత్యేక కృతజ్ఞతలు

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషి చేసిన ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలంటూ ఏఎంసీ డైరెక్టర్ శృంగారపు నాగ సుబ్బారెడ్డి తెలిపారు. తెదేపా మండల అధ్యక్షులు మోడి ఆంజనేయులుతో కలిసి నాగసుబ్బారెడ్డి ఒంగోలులోని ఆయన స్వగృహంలో ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించారు. కరోనా తర్వాత నుండి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలువక పడిన ఇబ్బందులను తొలగించటంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, వారందరి తరుపున తాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతున్నట్లు నాగ సుబ్బారెడ్డి ఎంపీకి వివరించారు. వారి వెంట చిలకపాటి క్రిష్ణాచారి, నిమ్మకాయల మహేష్‌రెడ్డి తదితరులున్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : బీజేపీ మండలాధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని జయవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు కృష్ణారెడ్డి, చిల్లర సురేష్ బాబు ముప్వల వెంకట సురేష్ పాల్గొన్నారు.

20న అక్కినేని నాగేశ్వరరావు జయంతి

సినీ సంగీత విభావరి

విశాలాంధ్ర-ఒంగోలు : నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకల బ్రోచర్‌ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు తెలుగు సినిమా కళామతల్లికి రెండు కళ్ళులాంటి వారిని అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు, ఘంటసాల మాస్టర్ సారథ్యంలో వచ్చిన అనేక పాటలు నేటికీ ఆపాతం మధురాలగా మిగిలిపోయాయి అని అన్నారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కల్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఒంగోలు సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ ఆవరణలో సాయంత్రం 20వ తేది శనివారం సాయంత్రం 6 గంటల నుంచి అక్కినేని నాగేశ్వరరావు నటించిన సినిమాలలో నుంచి మధుర గీతాలతో ప్రముఖ గాయని గాయకులతో సినీ సంగీత విభావరిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్స్ పాడుతా తీయగా విన్నర్ "అజిత్ రామ్"ను అక్కినేని నాగేశ్వరరావు అవార్డుతో సత్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ కవి పొన్నూరు వేంకట శ్రీనివాసులు వ్యాఖ్యానంతో సాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో అక్కినేని కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, అధ్యక్షులు కల్లగుంట కృష్ణయ్య, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సింగరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 18 । సెప్టెంబరు । 2025

వృత్తి నిపుణులకు సమాజంలో విశేష గౌరవం

జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు : నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ విశేష గౌరవం ఉంటుందని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడు గా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. సమాజంలోని వృత్తి నిపుణులు, శిల్పులు, కార్మికులు అందరికీ గౌరవప్రదమైన స్థానం కలిగించే విశిష్ట దినంగా ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా అభివృద్ధిలో కార్మికులు, శిల్పులు, వృత్తిదారుల పాత్ర అమోఘమని, వారి శ్రమ, కృషి, ప్రతిభతోనే సమాజం సుస్థిర అభివృద్ధి సాధిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.జ్యోతి, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, విశ్వ బ్రాహ్మణ సంఘాల నాయకులు ఏలూరి కోటేశ్వరరావు, పి.ఎస్. బాబు, ఆదిమూలం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. ప్రకాశం భవనం లోనూ విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ తో పాటు డీఆర్వో బి.చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.

కురిచేడులో విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక దర్శి పోవు రోడ్డులో ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో వేంచేసియున్న శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుల విగ్రహాల కు ఉదయమే పంచామృత అభిషేకాలు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ మండపారాధన పూజలు చేశారు. తదుపరి విశ్వకర్మ యజ్ఞక్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరిగా పూర్ణాహుతి అన్న సంతర్పణ కార్యక్రమాలను చేశారు.

మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గిద్దలూరు : మోదీ జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో పిఆర్ కాలనీలోని సంజీవని అనాధ ఆశ్రమములో నిర్వహించారు. పిల్లలకు ఫ్రూట్స్, బిస్కెట్స్, ఒక నెల రోజులకు సరిపడిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్నాం:ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి అభివృద్ధి చేసి చూపిస్తామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం గిద్దలూరు లోని పురవీధులలో ఆయా గ్రామాలను నుండి వచ్చిన మహిళలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టలేని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం ఆర్థిక భారాన్ని అధిగమించి ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుందన్నారు. తెలుగుదేశం అంటేనే అభివృద్ధిని అభివృద్ధిని సాధించేందుకు ఎన్ని సవాలైన ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇస్తామని ఇచ్చిన ఆమెని అమలు చేయడం కొంచెం ఆలస్యమైతే ప్రతిపక్షం గోల చేసి రాసి రంపన పెట్టిందన్నారు. ఫ్రీ శక్తి పథకంతో మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణంతోతో వైఎస్ఆర్సిపి ఏం చేయాలో అర్థం కాక ఏదో ఒక అంశాన్ని తీసుకొని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. కర్ రోజుకు లక్షలాదిమంది చొప్పున మహిళలు ఫ్రీ బస్సును ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం చేసిన పనిని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. చదువుకుంటున్న యువతల నుండి పనిచేసుకునే రోజువారి కూలీలతో పాటు అనేక మందికి ఫ్రీ బస్సు ఆసరాగా నిలిచిందని అన్నారు. ఇందుకు మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపు తున్నారన్నారు. భారీగా తరలివచ్చిన మహిళలతో గిద్దలూరు పట్టణం మహిళలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుడత మధుసూదన్ రావు, ఎ ఎం సి చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, అనుబంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర -చీమకుర్తి: వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కులను సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తిలో పంపిణీ చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్. చీమకుర్తి మండలంలో 25 గ్రామాలలో 67 మందికి 42 లక్షల 90 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఆ గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి తెలుసుకుంటూ ఆ గ్రామాల్లోని సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలను,పరిశీలించిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్. కొన్ని చోట్ల డ్రైనేజీలను వేయించాలని, కొన్నిచోట్ల సిసి రోడ్లు వేయించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాదు, ఎన్నారై తక్కెళ్లపాటి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, మండల సెక్రెటరీ ఇస్తర్ల ఏడుకొండలు, గొల్లపూడి సుబ్బారావు,రాయపాటి రాంబాబు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల: మండల ప్రజలు కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని వెలిగండ్ల తెలుగుదేశం మండల అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో జనని చారిటబుల్ ట్రస్ట్, శంకర్ కంటి హాస్పిటల్ ,జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో ఈనెల 20వ తేదీ శనివారం అమరావతి గ్రౌండ్ నందు కంటి వైద్య శిబిరం జరగనున్నది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంపంచుకోవాలని కోరారు గతంలోని ఏ ఎమ్మెల్యే చేయని మంచి కార్యక్రమాలు మన శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్నందున ప్రజలు అందుకు అనుగుణంగా మేలగాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ మీనిగ కాశయ్య మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి.భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, రామ లింగాపురం మాజీ పార్టీ అధ్యక్షులు గజ్జల భాస్కర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

యూరియాను అవసరం మేరకే వినియోగించండి

విశాలాంధ్ర- వెలిగండ్ల: రైతులు పంటలకు యూరియాను పరిమితంగా వాడాలని మండల వ్యవసాయ అధికారిని తమ్మినేని శిల్ప కోరారు. బుధవారం మండలంలోని రామగోపాలపురం, మోటుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియాను అవసరం మేరకే వినియోగించాలని పరిమితికి మించి వినియోగించరాదని సూచించారు బార్లీ పొగాకు సాగు చేయకూడదని తెలియజేశారు ఈ క్రాఫ్ట్ నమోదు చేసుకోవాలని ఈ క్రమంలో ఈ క్రాఫ్ట్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొబ్బ రమణారెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త సేకరణ పై అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం పొన్నలూరులో బుధవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఆధ్వర్యంలో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా డిపిఓ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి సేకరించడం జరగాలని ఇంటి మహిళలకు క్లాస్ మిత్రులకు తెలియపరిచారు. అనంతరం పొన్నలూరులో ఉప్పలదిన్నె రోడ్డు బజారులో బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ లో ప్రతి ఇంటికి తిరిగి చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ దగ్గర సేకరించిన తడి చెత్తను ఎలా కంపోస్ట్ చేస్తారో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, నేటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : వైసిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి పద్మ కుమారుడు ఓరుగంటి వెంకటేష్ అకాల మృతి చెందారు. ఆయన దశదిన కర్మ బుధవారం జరిగింది. కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలువేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఓరుగంటి వెంకటేష్ పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసిపి మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్, వైసిపి గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఓకె రెడ్డి, షేక్ గయాజ్,శ్రీరామ శ్రీనివాసులు,కటికల వెంకటరత్నం, పాలేటి ప్రేమ్, మూరబోయిన రాధాకృష్ణ, గాయకవాడ సుభాషిని, పందిటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాకల జడ్పీ హైస్కూల్లోనే నలుగురు సైకో ఉపాధ్యాయులు

దళిత నేత నీలం నాగేంద్రరావు ఫిర్యాదు

విశాలాంధ్ర-ఒంగోలు : విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న సైకో టీచర్లను జైళ్లకు పంపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు జిల్లా కలెక్టర్ రాజా బాబును కోరారు. బుధవారం నీలం నాగేంద్ర నూతన కలెక్టరు రాజా బాబునును కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కీచక టీచర్ల లైంగిక వేధింపులు – పోలీసులు, విద్యాశాఖ అధికారుల వైఖరి గురించి కలెక్టర్తో చర్చించారు. నాగేంద్ర కలెక్టరుతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా తురకపాలెంలో మెడికల్ ఎమర్జెన్సీ బర్నింగ్ ఇష్యూ అయితే, ప్రకాశం జిల్లాలో లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినులకు పోలీసులు, విద్యాశాఖ అధికారులు చేస్తున్న అన్యాయం బర్నింగ్ ఇష్యూ అన్నారు. ఒక్క విద్యార్థిని లైంగిక వేధింపుకు గురైందని ఫిర్యాదు చేస్తే, విచారణలో ఐదుగురు విద్యార్థినులు తమపై ముగ్గురు టీచర్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని చెప్పారన్నారు. ఉళ్ళపాలెం వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యను కలెక్టర్ తమీం అన్సారియా సస్పెండ్ చేశారన్నారు. చిరుమామిళ్ళ మాధవరావు, ఉలిచి సుబ్బారెడ్డిలు లైంగిక వేధింపులకు పాల్పడినట్లు నిర్ధారణ జరిగి 50 రోజులు దాటినా, వీరిని ఇంకా సస్పెండ్ చెయ్యలేదన్నారు. డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ నుండి ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించిన సింగరాయకొండ ఎస్సై మహేంద్రపై, డీఈఓ కిరణ్ కుమార్ కలెక్టరుకు ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. గోప్యంగా ఉంచాల్సిన బాధిత విద్యార్థినుల పేర్లను ఎస్ఐ మహేంద్ర డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్తో బలవంతంగా రాయించారన్నారు. ఎస్ఐ మహేంద్ర బాధిత ఆడపిల్ల తల్లిదండ్రులను ఎమోషనల్ గా బెదిరించి, లైంగిక వేధింపుల నేరం జరగనట్టుగా విద్యార్థినులతో తప్పుడు స్టేట్మెంట్లు రాయించాడన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ముగ్గురు టీచర్లలో ఒకరైన ఉలిచి సుబ్బారెడ్డి రిటైర్మెంటు దగ్గరలో ఉన్నారని, సుబ్బారెడ్డిని కాపాడేందుకు ఎస్ఐ మహేంద్ర పిల్లి హజరత్తయ్య నిందితుడుగా ఉన్న ఫోక్సో కేసును ఫాల్స్గా రిఫర్ చేస్తున్నారన్నారు. హజరత్తయ్యతో సహ సుబ్బారెడ్డి, మాధవరావుల మీద స్టేట్మెంట్ ఇచ్చింది ఒకే విద్యార్థిని కావడంతో, ఆ విద్యార్థిని స్టేట్మెంట్ మార్చేందుకు ఎస్ఐ మహేంద్ర ముగ్గురు టీచర్లతో డీల్ సెట్ తీసుకున్నాడన్నారు.

చేనేత సహకార సంఘాలను కాపాడుకుందాం

- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

విశాలాంధ్ర - రేపల్లె : చేనేత సహకార సంఘాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించడంతోపాటు చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేనేత సహకార సంఘాలు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త అధ్యయన యాత్ర గురువారం బాపట్ల జిల్లాకు వస్తున్న సందర్భంగా బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో ఊరుకు పోతుండడంతో ఉపాధి కరువైన కార్మికులు అర్ధ ఆకలితో జీవనం సాగిస్తూ ఆకలి చావులకు, ఆత్మహత్యలకు బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత దశాబ్ద కాలంగా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల రూపంలో చెల్లించవలసిన రూ.127.87 కోట్లు చెల్లించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ఈ కారణంగా ఆయా సహకార సంఘాలు కార్మికులకు ఉపాధిని కల్పించలేక పోతున్నాయని ఆయన ఆరోపించారు.అలాగే సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి సహకార సంఘాలకు శాపంగా మారుతుందని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుదును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోని విడుదల చేసి నాలుగు మాసాలు అవుతున్నప్పటికీ కార్మికులకు ఉచిత విద్యుత్తు అమలు కావటం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించడంతోపాటు తక్షణమే ఆయా సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించి కార్మికులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆకలి చావులు,ఆత్మహత్య నుండి కాపాడాలని కోరుతూ గురువారం భట్టిప్రోలుకు వస్తున్న చేనేత అధ్యయన యాత్రలో కార్మికులు భాగస్వాములు కావాలని బాలాజీ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు,కె.వీర మోహన్‌రావు,వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం

విశాలాంధ్ర - యద్దనపూడి : తల్లిపాలు బిడ్డకు అమృతం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత అన్నారు.మండలంలోని తను బొద్దువారిపాలెం గ్రామంలో పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శిశువులకు చిన్న పిల్లలకు తల్లిపాలు ఏ విధంగా పట్టవలెను,చిన్న పిల్లలకు ఫీడింగ్ అందించడం ఏ విధమైన పద్ధతులలో అందించాలని తల్లులకు వివరించారు.పోషణకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబర్ 16వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఏఎన్ఎం సరిత, మరియమ్మ,ఎంఎల్‌హెచ్ పి.సుకన్య స్కూల్ టీచర్ సిహెచ్ రాజేశ్వరి,ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఏ.అనురాధ,అశ్విని, ఏ.రేవతి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల అందజేత

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెంలోని ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత మాదాల సుబ్బారావు చేయూతనిచ్చారు.బుధవారం స్కూలు హెచ్ఎం అమీరజాన్ సమక్షంలో పిల్లలకు హ్యాండ్ రైటింగ్,కాపీరైట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఎస్ఎంసీ ఛైర్మన్ ఆవుల నాగేశ్వరరావు, సన్నెబోయిన వెంకట్రావు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డుపై దమ్ము చక్రాల ట్రాక్టర్

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో నూతన రోడ్లుపై రబ్బరు తొడుగు లేకుండా దమ్ము చక్రాల ట్రాక్టర్ నడపటంతో ముక్తేశ్వరం,సూరేపల్లి,వైదన గ్రామాలలో కోట్లాది రూపాయలతో నూతన రోడ్లు రోడ్డు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు.ఇటీవల పోలీస్ యంత్రాంగం రైతులతో మీటింగ్ నిర్వహించిన రోడ్ల దెబ్బ తినకుండా రబ్బర్ తొడుగు తొడగాలని డిఎస్పీ రామాంజనేయులు,సీఐ వెంకట్రావు ఎస్సై వై. నాగరాజు చెన్నుపల్లి గ్రామంలో ట్రాక్టర యాజమాన్లకు సూచనలు అవగాహన కార్యక్రమం చేపట్టిన ఫలితం లేకుండా పోతుంది.

మహిళల ఆరోగ్యానికి ఎస్ఎన్ఎస్ పీఏ పథకం దోహదం

విశాలాంధ్ర - పర్చూరు : కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి స్వస్థ్ నారీ సశక్ పరివార్ అభియాన్ పథకం (ఎస్ఎంఎస్ పిఏ) ప్రారంభించిందని పర్చూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ సౌమ్య తెలిపారు.పథకాన్ని స్థానిక వైద్య శాలలో ప్రారంభించారు.మహిళలకు అసంక్రమిత వ్యాధుల కోసం స్క్రీనింగ్ పరీక్షలుజరిపామని,బీపీ,షుగర్,థైరాయిడ్,క్యాన్సరు తదితర వ్యాధులకు మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు మామిడిపాక హరిప్రసాద్, కోడూరి శేష బ్రహ్మాచారి,వైద్యులు డాక్టర్ ఆలీ,గురు మహేశ్వరరావు,సత్య దీప్తి,అరుణ కుమార్, హెడ్ నర్స్,ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

పెరిగిన సాగర్ డ్యాం నీటిమట్టం

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండలంలోని ముక్తేశ్వరం గ్రామ రైతులు 100కి 98 శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తూ ఉంటారు.అలాగే వరి సాగుపై ఎక్కువ లాభాలు వచ్చిన నష్టాలు వచ్చిన వరి సాగుపై మక్కువ చూపిస్తారని రైతులు తెలిపారు.రెండు సంవత్సరాల నుంచి వరి సాగుపై లాభాలు రావడంతో పక్కనే ఉన్న సంతమాగులూరు మండలంలో కొన్ని గ్రామాలలో ముక్తేశ్వరం రైతులు మాగాని పొలాలు ఒక్కొక్క రైతు 20 ఎకరం చొప్పున ముందస్తు కౌలు ఇచ్చి వరి పైరు సాగు చేస్తున్నారని సమాచారం. ముక్తేశ్వరం గ్రామ రైతులు రైతులకు సబ్సిడీ ఎరువులు తక్కువలో వస్తాయని కోరుకుంటున్నారు.

కుక్కల దాడి నుండి కాపాడాలి

విశాలాంధ్ర - పర్చూరు : గ్రామంలో కుక్కల దాడి వలన ప్రజలు గాయపడుతున్నారని,వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని మంగళవారం గ్రామ కార్యదర్శి ఆళ్ళ మస్తాన్రావుకు గ్రామస్తులు వినతిపత్రాన్ని అందించారు.పిచ్చికుక్క కాటుకి 8 మంది గురి అయ్యారన్నారు. గ్రామంలో కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని వారు కోరారు. మల్లా శ్రీనివాసరావు,కోటా శ్రీనివాసరావు,యద్దనపూడి హరిప్రసాద్, లంకా శివ,రావువారి ప్రసాద్,తులసి రాజేష్,పేర్ని హరి ఉన్నారు.

కరువు భత్యం,మధ్యంతర భృతి ప్రకటించాలి

ఎస్టీయూ డిమాండ్

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని పాఠశాలల్లో బుధవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే మంజూరు చేయాలని,12వ పిఆర్సి కమిషన్ చైర్మన్‌ను నియమించాలని కోరారు.ఈలోపు కనీసం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ఉపాధ్యాయులకు బోధనేతర పనులను తగ్గించాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ 7న ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్టీయూ ప్రతినిధులు యేసు రత్నం, బి.వెంకటే శ్వర్లు,కట్ట సుబ్బారావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

బీరువా వితరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎన్.ఆర్. అండ్.పీ.ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు చక్క చెన్న నారాయణ ఆర్థిక సహకారంతో మండలంలోని చీరాలనగర్ పంచాయతీ,పాత చీరాలలోని సూర్యదేవాలయం అవసరాల నిమిత్తం రూ. 10,000లు విలువ గల ఐరన్ బీరువాను వితరణ చేశారు. పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్,నారాయణమూర్తి,వంగర పూర్ణచంద్రరావు, గుంటూరు రామమోహనరావు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

హౌసింగ్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : హౌసింగ్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రవీంద్ర పట్టణ ప్రజలకు సూచించారు.బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి గృహ నిర్మాణ పథకం కింద రూ.2.5 లక్షలు రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ రుణం పూర్తిగా ఉచితం అన్నారు. సచివాలయాల్లో,మున్సిపల్ కార్యాలయంలో గాని దరఖాస్తులు చేసుకోవాలన్నారు.గృహ రుణాలకు సంబంధించిన కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో సిటీ లెవెల్ టెక్నికల్ సెల్ అధికారిని పిఎన్జే లక్ష్మి పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తిస్తే సమాచారం ఇవ్వండి

పట్టణ సీఐ రాంబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : స్కూల్‌కి వెళ్లే సమయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే నేరుగా నాకు చెప్పండి నేను వాళ్ళ పని పడతానని పట్టణ సీఐ రాంబాబు వసతి గృహ బాలికలకు తెలిపారు.బాపట్ల పట్టణంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం వసతి గృహ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల సమయంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.ఒక ప్రణాళిక ప్రకారం క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు.ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని చదువుకుని ఉద్యోగం వచ్చే వరకు చదివి ప్రయోజకులు కావాలన్నారు.అపరిచిత వ్యక్తులకు మీ సమాచారం అసలు ఇవ్వొద్దు మీకు తెలియని వ్యక్తులతో మీరు పట్టించుకోవద్దు,స్కూల్‌కి వెళ్లే సమయంలో రోడ్లు దాటే సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని చెప్పారు.స్కూల్ సమయంలోనే కష్టపడి చదివితే మంచి జీవితం ఉంటుందని చెప్పారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై విజయ్ కుమార్, కానిస్టేబుల్స్ కాటంరాజు తదితరులు ఉన్నారు.

జల్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఇంటింటికీ రక్షిత మంచినీరు అందించే దిశగా పాతమాగులూరులో కోటి రూపాయలతో జల్ మిషన్ పనులను బుధవారం ప్రారంభించారు.ముందుగా సర్పంచ్ జిర్రా విజయ బాబు ప్రత్యేక పూజలు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేసి,గ్రామ ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ. ఎస్ శాఖ ఏఈ ఎస్కే ఖాశిం,కూటమి నేతలు పాల్గొన్నారు.

నానో యూరియాతో ప్రయోజనాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని పిట్టువారిపాలెం, బుర్లవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలకు నానో యూరియా వాడటం వలన మొక్కలకు నేరుగా నత్రజని పోషకం అందుతుందన్నారు.దీనివలన మొక్కలు ఎక్కువగా పెరగడానికి అవకాశం ఉంటుందని,భూమిలో స్థిరీకరించడం, ఇంకిపోవడం లాంటి నష్టాలు ఉండవని తెలిపారు.ఎకరాకు అర లీటరు పిచికారి చేయడం వలన నత్రజని మొక్కలకు నేరుగా అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం జ్యోతి,వీఏఏ నీలిమ,ఏపి సిఎన్ ఎఫ్ సిబ్బంది పావని,రైతులు పాల్గొన్నారు.

స్వర్ణ పీహెచ్‌సీలో స్వస్థ నారీ సశక్త్ పరివార్

విశాలాంధ్ర - కారంచేడు : మండల పరిధిలోని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యశాలలో బుధవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ శాలిని మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ,శక్తివంతమైన కుటుంబ నిర్మాణమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని పేర్కొ న్నారు.మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం,సమతుల ఆహారం తీసుకోవడం,శారీరక,మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామ్మోహన్‌రావు,హెచ్ఈవో నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలతోనే కుటుంబం,సమాజం బలపడుతుందన్నారు.

జీవన ఎరువులతో నత్రజని ఆదా

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని బుదవాడ, కశ్యంవారి పాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి పాల్గొని పొలం పిలుస్తుంది ముఖ్య ఉద్దేశం వివరించి మాట్లాడుతూ సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతుల్లో భాగంగా పచ్చిరొట్ట పైర్లు సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నుట వలన,వర్షం ప్రారంభానికి ముందు పొడి విత్తనాలు నాటడం విత్తినం 50 రోజుల తర్వాత మట్టిలో కలియదున్నుట వలన 25శాతం ఎరువుల ఆదాగునని, తెలిపారు.ఈ సమావేశంలో బుదవాడ సొసైటీ ప్రెసిడెంట్ రామి రెడ్డి,నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖలు సహాయకులు బి. వినయ్ కుమార్,పవిత్ర పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే స్వస్థ్ నారీ సశక్త్

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ వేడుక సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ వారు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆసుపత్రిలోని పలు విభాగాలను తనిఖీ చేశారు.రక్త పరీక్షల ల్యాబ్‌లో దాదాపు రూ.50 లక్షల పరికరాలు ఉన్నప్పటికీ వైద్యులు రక్త పరీక్షలను బయట ప్రైవేటు ల్యాబ్‌లకు పంపిస్తున్న విషయంపై కొంతమంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ఎమ్మెల్యే ఏలూరి వైద్యులను ప్రశ్నించగా ఇటీవల రిపేరు వచ్చాయని అందువలన బయటకు పంపిస్తున్నామని వైద్యులు తెలిపారు.మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా రాష్ట్రం,దేశం బాగుంటుందన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పేద అభ్యున్నతి,మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా మహిళా ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. నేటి నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. .రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తుందన్నారు.పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు భరించేలా ప్రణాళికలు అమలు చేస్తుందన్నారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి ఆసుపత్రి కమిటీ వైద్యులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఎండి ఫారుక్,మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రజాక్,కామినేని జనార్దన్,తాడి నాగేశ్వరావు,తొండేపు ఆదినారాయణ,కమ్మ శివ నాగేశ్వరావు,జస్ట్ వెంకట నారాయణ బాబు స్థానిక నాయకులు,కార్యకర్తలు ఏలూరి అభిమానులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వేటపాలెం : మండల స్థాయి వ్యాసరచన,డిబేట్ పోటీల్లో పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచి ప్రతిభ చాటారు.బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి, వేటపాలెం మండల ఎంఈఓ సూచనల మేరకు బుధవారం వేటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించారు. సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణు గోపాలరావు,ఆంగ్ల ఉపాధ్యాయులు పి.పద్మ,ఎండెం పోతురాజు ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. వేటపాలెం బీబీహెచ్,పందిళ్ళపల్లి, దేశాయిపేట,ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వ్యాసరచన పోటీల్లో పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన యడవల్లి తేజస్విని,పొన్నూరు కీర్తి దుర్గా కామాక్షి,పి.భావనిక లక్ష్మి గ్రూపు ప్రథమ స్థానాన్ని సాధించింది.డిబేట్ పోటీల్లో ఇరపని లాస్యశ్రీ, ఆముదాలపల్లి ప్రవల్లిక,జె.భాగ్యశ్రీ గ్రూపు ప్రథమ స్థానం దక్కించుకుంది.ఈ విజేత బృందాలు సెప్టెంబర్ 18న బాపట్లలోని ఎస్.ఎం.జి బాలికల పాఠశాలలో జరగబోయే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు.విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని,స్టాఫ్ సెక్రటరీ కె.సోమశేఖర్‌తో పాటు ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఎస్టీయూ ప్రతినిధులు యేసు రత్నం,బి.వెంకటేశ్వర్లు,కట్ట సుబ్బారావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఆరోగ్యకరమైన మహిళలు,శక్తివంతమైన కుటుంబమే లక్ష్యంగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఎంపీడీవో జ్యోతిర్మయి,వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు.బుధవారం సంతమాగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య బృందం పర్యవేక్షణలో మహిళలకు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కొన సాగుతుందని చెప్పారు. వైద్యులు సాహితీ, జ్యోత్స్న, సూపర్ వైజర్లు భూపాల్ రెడ్డి, రవికుమార్, ప్రసన్నకుమారి, రామకోటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ రామస్వామి జయంతి

విశాలాంధ్ర - బాపట్ల : ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుండి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై పెరియార్ రామస్వామి పోరాటం చేశారని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాగిత కోటేశ్వరావు తెలిపారు.రామస్వామి నాయక్ జయంతి వేడుకలను చీరాలలో నిర్వహించారు. పెరియార్ రామస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి ఆత్మగౌరవం లేకుండా అవమానపరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి నాయకర్ అని కొనియాడారు. పేదలకు అధికారం,ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శమన్నారు. బహుజన సమాజం పెరియార్ రామస్వామి నాయకర్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రభుత్వం

- డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : నిరుద్యోగుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపుతుందని మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి అన్నారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించిందన్నారు.టీడీపీ అంటే డీఎస్సీ డీఎస్సీ అంటే టీడీపీ అని మరోసారి నిరూపితమైందన్నారు.నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చి హామీ పరిపూర్ణం చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వందేనన్నారు. ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన గత ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఒక్కటి కూడా నిర్వహించలేదని ఆరోపించారు. తహశీల్దార్ ప్రశాంతి, రాంబాబు , మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా రామాంజనేయులు, సెక్రటరీ హరిబాబు, సర్పంచ్ బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు ,పి ఏసిఎస్ అధ్యక్షులు హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంజన వెంకట సుబ్బారావు,బషీరు,గుంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహణ

- యువతను మోసం చేసిన జగన్
- ఏపీటి డీసీ సంస్థను ప్రైవేటు పరం చేయటం లేదు లీజుకు ఇస్తున్నాం
- ప్రైవేటీకరణకు, పి.పి.పి.కి తేడా తెలియని జగన్
- ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ

విశాలాంధ్ర- ఒంగోలు : తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మెగా డీఎస్సీను పారదర్శకంగా నిర్వహించిందని, జగన్ ప్రభుత్వం మాత్రం నిరుద్యోగులను మోసం చేసిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి 150 రోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తిచేయడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం రావడం గర్వ కారణమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూ ఎస్, దివ్యాంగులకు వయస్సు మినహాయింపు ఇచ్చి అండగా నిలిచామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి ఎస్సీ సబ్‌క్లాసిఫికేషన్, స్పోర్ట్స్‌మెన్ కోటా, వర్టికల్,హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేసిన డీఎస్సీ ఇదేనని స్పష్టం చేశారు. 2014-2019 మధ్య రెండు డీఎస్సీల్లోనే 18 వేల పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని, మొత్తం మీద చంద్రబాబు నాయుడు హయాంలో 14 డీఎస్సీల ద్వారా 1.96 లక్షల పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. సమగ్ర శిక్షా సొసైటీ కింద 729 నాన్-టీచింగ్ పోస్టులు, 90 మంది ఎస్టి యువతకు ఉపాధ్యాయ నియామకాలు, 3619 మంది జూనియర్ కాలేజీ లెక్చరర్ల సేవల పునరుద్ధరణ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నా మని తెలిపారు. ఎన్నికల ముందు 2.3 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, చివర్లో కేవలం 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో ఒక్క పారదర్శక డీఎస్సీ కూడా జరపలేదని ధ్వజమెత్తారు. టీచర్లు ఉద్యమిస్తే లాఠీచార్జ్ చేయడం, అనవసరమైన ఆన్‌లైన్ పర్యవేక్షణలతో ఒత్తిడి పెంచడం, షోకాజ్ నోటీసులు ఇస్తూ ఉపాధ్యాయుల గౌరవాన్ని తుంచారని విమర్శించారు. ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశమే" అని డా. నూకసాని బాలాజీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థను ప్రైవేటుపరం చేయడం లేదని లీజుకు ఇస్తున్నామని తెలిపారు. హస్పిటాలిటీ మేనేజ్మెంట్ ను లీజుకు మాత్రమే ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలు నిర్మించడానికి కేంద్రం వాటాగా రూ 975కోట్లు ఇచ్చిందని, దాదాపు రూ.5వేల కోట్లను ప్రభుత్వం అప్పు చేసిందని, అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వైద్య కళాశాలల పరిస్థితి ఉందని విమర్శించారు. అసలు ఆ నిధులు ఎటు మళ్లించారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యూరియా అవసరమైన రైతులకు కూటమి ప్రభుత్వం అందించేందుకు చర్యలు చేపడుతుంటే యూరియా రైతులకు అందించట్లేదని వైసిపి ఫేక్ ప్రచారాలను చేస్తుందని దుయ్యబట్టారు. ఇలాంటి అసత్య ప్రచారాలను చేస్తున్నవారిపై కూటమి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

మేదరమెట్లలో అన్నగారి సంత

విశాలాంధ్ర - కొరిశపాడు : మేదరమెట్ల మార్కెట్ యార్డులో ప్రతి బుధవారం అన్నగారి కూరగాయల సంత జరుగుతుంది. ఆకుకూర ప్రియులకు తాజాగా కూరగాయలు సరసమైన ధరలతో ప్రజలకు అందుబాటులో అద్దంకి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. వ్యాపారులు ధరలను వినియోగదారులకు సక్రమంగా విక్రయి స్తున్నారా లేదా అని అద్దంకి వ్యవసాయ శాఖ కమిటీ చైర్పర్సన్ వరగాని పద్మావతి సూచనలతో సిబ్బంది పర్యవేక్షించారు. కార్యక్రమంలో మంద నాగేశ్వరరావు మార్కెట్ యార్డ్ యార్డు ప్రతినిధులు కె.సూర్యప్రకాష్ రెడ్డి,సిద్దయ్యలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో నియోజకవర్గం పరిధిలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న రోగులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 8.44 లక్షల చెక్కులను 17 మంది లబ్ధిదారులకు టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేక రామకృష్ణ,పంతాని మురళీధర్ రావు,జీవి నాగేశ్వరావు,కొలసాని రాము,ధర్మ తేజ,చెన్ను నాగమల్లేశ్వరరావు,తాడిపర్తి మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - కారంచేడు : ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం కారంచేడు గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్వో నాగరాజు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 11,790 స్మార్ట్ రేషన్ కార్డులు కారంచేడు మండలానికి వచ్చాయని,వాటిని అర్హులైన కుటుంబాలకు దశలవారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు,గ్రామ పెద్దలు,ప్రభుత్వ అధికారులు,సిబ్బంది హాజరై,స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

వ్యవసాయ సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు. బుధవారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు ఆధ్వర్యంలో రేపల్లె వ్యవసాయ శాఖ ఏడి అద్దేపల్లి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై రైతులకు వ్యవసాయ పరంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివా సరావు,వీఆర్వో నాగలక్ష్మి,వ్యవసాయ సిబ్బంది నాగమణి,నాగరాణి,కన్నేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులకు సన్మానం

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి తోట చిన్న పలువురు టిడిపి నాయకులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు,పట్టణ అధ్య క్షులు బత్తుల వెంకటాద్రిని ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు దొర తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, ప్రసాదులు పాల్గొన్నారు.

75 మంది రక్తదానం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రధాని నరేంద్ర మోడి 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని లా కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోడి పుట్టినరోజు సందర్భంగా జరుగుతున్న సేవా పక్షోత్సావాలు భాగంగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్స్ సెల్స్ కన్వీనర్ నర్సింగరావు, క్విస్ విద్యాసంస్థలు, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

మోడీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా 75 మంది విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు, మోడీ అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని కళాశాల సెక్రటరి సివి. రామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరి మాకినేని అమరసింహం, యువమోర్చ అధ్యక్షులు వువ్వాడ దామోదర్, రాయపాటి అజయ్, ఆశారావు, విజయరావు, జె.రమాదేవి, యోగయ్య యాదవ్, శివాజీ యాదవ్, గరికపాటి వంశీకృష్ణ, నాయక్, రాజేష్ వర్మ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర - బేస్తవారిపేట : స్థానిక కేజీబీవీ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను ఎంఈఓ-2 సీవీ రమణారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఈ సంవత్సరం రబీ సీజన్లో నల్లబర్లీ పొగాకు సాగును నిషేధించడం జరి గిందని మండల వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ అన్నారు. మండలంలోని జేబీకేపురం, చెట్టిచర్ల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వైట్ బర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ నుండి బైబ్యాక్ అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే పంటను సాగు చేయాలని తెలిపారు. నానో యూరియాతో అనేక ఉపయోగాలున్నా యని, అర లీటర్ నానో యూరి యా బాటిల్‌లో ఒక బస్తా యూరియాలో ఉండే పోషకా లన్నీ ఉంటాయని, నానో యూరియాను పురుగుమందు లతో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు. రైతులు పంటలకు పై పాటుగా యూరియా బస్తాలకు బదులు నానో యూ రియాను వాడు కోవాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణే ష్, ఉద్యాన వనవిస్తరణాధికారి చిన్న శేషగిరి, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం : ఎంతో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు నాటి ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని, అయితే ఈ కళాశాలను ఎన్డీఏ కూటమి ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వ హించాలనే ఆలోచనకు స్వస్తి పలకాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చేపడతామని నియోజకవర్గ వైఎస్సీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్వహణలోనే మెడికల్ కళాశాలను కొనసాగించాలని కోరుతూ ఈ నెల 19 వ తేదీ మెడికల్ కాలేజీ వద్ద జరుగు ధర్నా కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబేగ్, రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసీపీ విభాగం ఇంటలెక్చువల్ విభాగం రాష్ట్ర సెక్రెటరీ లు డాక్టర్ సి హెచ్ కనక దుర్గ, మేడా బద్రీనాథ్, పార్టీ పోలింగ్ బూత్ విభాగం రాష్ట్ర సెక్రెటరీ పత్తి రవిచంద్ర, పార్టీ పట్టణ అధ్యక్షు లు ఎస్.కె సలీం, ఎంపీపీ లు బండి లక్ష్మీదేవి ఎస్ సుబ్బారెడ్డి, మండలాల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి, పార్టీ నాయకులు గుంటక చెన్నారెడ్డి,డాక్టర్ సయ్యద్ మక్బూల్ భాష, నల్లబోతుల కొండయ్య, ఎస్ ఎస్ నజీర్ అహ్మద్ , శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఎస్ఎన్'లో రక్తదాన అమృత మహోత్సవ్ 2.0

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక ఎస్ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన మహోత్సవ్ 2.0 కార్యక్రమం నవ్య బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో బుధవారం ఘనంగా నిర్వహించి నట్లు కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హర్ష ప్రీతం హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వైద్య రంగంలో పరిశోధన మూలంగా ఎన్నో ఆధునిక మార్పులు వచ్చినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయం ఇంకా వైద్యులు కనుగొనాల్సి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హర్ష ప్రీతం మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమా నమని ఏమీ ఆశించకుండా చేసే చిన్నదానమే ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్ర బాబు, పి నీలిమ, పి రవితేజ, ఎస్.కె నిరోష, అధ్యాపకులు ఆ జోసెఫ్, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్ రెడ్డి, అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది, నవ్య బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ వినోద్‌కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అంతరాయం లేకుండా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.పట్టణంలోని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు.బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చిందని కలెక్టర్ చెప్పారు.బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాపట్ల జిల్లాలో ఎంతమంది రైతులు,ఎంత పంట సాగు చేశారో ఆరా తీశారు.మన జిల్లాలో గోదాముల సంఖ్య, వాటిలో నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం కొనుగోలు చేసిన పొగాకు నిల్వలపై సంబంధిత దస్త్రాలను పరిశీలించారు.నిల్వ సామర్థ్యం లేకపోతే పొరుగు జిల్లాలకు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఇప్పటి వరకు జిల్లాలో 7,788 మంది రైతుల నుంచి 12వేల మెట్రిక్ టన్నుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు.మరో 1,600 మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు.రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటి వరకు కొనుగోలు చేసిన పొగాకును ఆయా గోదాములలో భద్రపరచడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన పొగాకు కొరకు గోదాముల కొరత,నిల్వ సామర్థ్యంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన సూచించారు.ఎప్పటికప్పుడు పొగాకు కొనుగోళ్లపై పర్యవేక్షణ ఉండాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ,ఆర్డీవో పి.గ్లోరియా,తహసిల్దార్ సలీమా తదితరులు ఉన్నారు.

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : మత్తుపదార్థాలకు యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు మత్తుపదార్థాల వలన కలిగే అనర్థాలు, వాటి బానిసత్వం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు,భవిష్యత్తుపై కలిగే ప్రభావం మొదలైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఈగల్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి,ఇతర మత్తుపదార్థాలు సమాజంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నాయన్నారు.వాటికి ఆకర్షితులవుతున్న వారిలో అధికంగా యువత,విద్యార్థులే ఉన్నారని తెలిపారు. సరదాగా ఒకసారి సేవించడానికి ప్రయత్నించి,చివరికి వాటికి బానిసలుగా మారిపోతున్నారన్నారు.వీటి వినియోగంతో మెదడు,మానసిక ఆరోగ్యం,అంతర్గత అవయవాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు.దీనివల్ల వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతోందని తెలిపారు. మత్తుపదార్థాల విక్రయం,అక్రమ రవాణా,వినియోగం చట్ట ప్రకారం నేరమని,ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని,వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈగల్ బృందాలు,జిల్లా పోలీస్ అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని,మంచి వాతావరణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై ఉంటే,వారిని ఆ ఊబిలోనుండి బయటకు తెచ్చేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సహాయం చేస్తుందన్నారు. అటువంటి వారికి బాపట్ల జిల్లాలోని చిన్నగంజాంలో గల డి-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స అందించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి,లేదా టోల్ ఫ్రీ నంబర్లు 1972,112లకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.సమాజంలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలు, యువత తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాలన్నారు.

రసవత్తరంగా అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం కొనసాగాయి. చవిటిపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుడ్డు డేవిడ్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఏడుకొండలు,ఎంఈవోలు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ హాజరయ్యారు.ఈసందర్భంగా మండల క్రీడల కో-ఆర్డినేటర్ పేరం శ్రీనివాసరావు పర్యవేక్షణలో అండర్-14,17 రెండు విభాగాల్లో పోటీలు రసవత్తరంగా జరిగాయి.800 మీటర్ల పరుగు పందెం సీనియర్ విభాగంలో విలియం కేరీ,నాగలక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే 600 మీటర్లలో అంకమ్మరావు,400లో కరిముల్లా, పూర్ణిమ,200లో విలియం కేరీ,100మీటర్లలో మస్తాన్ వలి, నాగమల్లేశ్వరి విజయం సాధించారు. అదేవిధంగా లాంగ్ జంప్‌లో రాజశేఖర్,పద్మజ (సీనియర్),హైజంప్ నందు లక్ష్మీ హర్ష,సూరిబాబు(జూనియర్), షాట్ పుట్‌లో శృతి(సీనియర్), హిందూ(జూనియర్),డిస్క్,జావెలిన్‌త్రో పోటీల్లో గోపీకృష్ణ (సీనియర్), బేబీ, చైతన్య (జూనియర్) గెలుపొందారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామ పెద్దలు వీరాంజ నేయులు,శ్రీనివాసరావు,వీడీలు శ్రీనివాసరెడ్డి (సంతమాగులూరు), నాగబోతు వీరేంద్ర(ఏల్చూరు), వెంకట్రావు(సజ్జాపురం) పాల్గొన్నారు.

గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - అద్దంకి : జిల్లాలో గొర్రెలు పొట్టేళ్లు దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగల ముఠాను అద్దంకి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో చీరాల డీఎస్పీ మోయిన్ కేసు వివరాలు వెల్లడించారు.కారంచేడు మండలం కుంకల మర్రు కు చెందిన చీ దరబోయిన రాజేంద్రప్రసాద్,షేక్ మొహమ్మద్ రఫీ,మణికంఠ,మార్టూరుకు చెందిన పిన్ని బోయిన శ్రీనివాసరావు ముఠాగా ఏర్పడి రాత్రుల సమయాల్లో గ్రామాల చివర్లో ఉన్న గొర్రెల దొడ్డిలో ప్రవేశించి గొర్రెలను దొంగిలిస్తున్నట్లు చెప్పారు బాపట్ల జిల్లా పోలీసులు గొర్రెల దొంగతనాలకు పాల్పడే ముఠాను బుధవారం అరెస్టు చేసి వారి నుంచి రూ.3,72,000 లక్షల విలువైన 21 గొర్రెలు నాలుగు పొట్టేలు ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సీఐ సుబ్బరాజు,ఎస్సై నరసింహ, ఏఎస్సై వసంత కుమార్,కానిస్టేబుల్ బ్రహ్మయాలను డిఎస్పీ రివార్డులు అందజేసి అభినందించారు.

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం విజయవంతం

- ఏపీఎస్ ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

విశాలాంధ్ర - రేపల్లె : ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకంతో మహిళలలో విశేష ఆదరణతో విజయవంతంగా వెలుగొందుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకాతిరుమలరావు అన్నారు.బుధవారం రేపల్లె ఆర్టీసీ డిపోను,డిపో పరిసరాలను,గ్యారేజీ పరిసరాలను ఎండి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని,ప్రవేశపెట్టిన ఐదు రకాల ఆర్టీసీ సర్వీసులో మహిళలు 90 శాతం వరకు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.ఆయా డిపోల పరిధిలో ఓఆర్ కూడా గతం కన్నా 60 నుండి 65 శాతం వరకు పెరిగిందన్నారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం సజావుగా సాగుతూ విజయవంతం అయిందన్నారు.రానున్న రోజుల్లో అన్ని డిపోలలో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించి మెరుగైన సేవలు అందిస్తామన్నారు.దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక సర్వీసులు ఆంధ్ర-తెలంగాణ ప్రాంతాల్లో ఆయా గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రానున్న కొద్ది నెలల్లో కొత్తగా మరికొన్ని కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి డి.సామ్రాజ్యం,ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్ కుమార్,డిపో మేనేజర్ సునీల్ కుమార్, డిపోలోని ఆయా కార్మిక సంఘాల నాయకులు, గ్యారేజీ సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ని కలసిన ముస్లిం సమాఖ్య వేదిక సభ్యులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్‌ని జిల్లా ముస్లిం సమాఖ్య వేదిక లీగల్ అడ్వైజర్ ప్రముఖ న్యాయవాది జమ్రుద్ భాష,గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లా బక్షి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిలాని,పఠాన్ మహమ్మద్ ఖాన్,న్యాయవాది మస్తాన్ తదితరులు జిల్లా కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం మండలం దత్తక్షేత్రం సమీపంలో బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకెళ్తున్న బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వేటపాలెంకు చెందిన మోజెస్,జబ్బార్ కాలనీకి చెందిన కొమ్ము జగదీష్ అనే ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బాధితులను రక్షించి పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న వేటపాలెం పోలీసులు 108 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.వారిలో జగదీష్ పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు వేటపాలెం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుచున్నారని సమాచారం.

పేదల వైద్యం కోసమే సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధిని సీఎం చంద్రబాబు అందిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన రూ.1,03,31,200 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదన్నారు.పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.9 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని సిఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు వెల్లడించారు.కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్య సేవలు అందించేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.గత ప్రభుత్వంలో రూ.500 కోట్ల రూపాయల విలువైన రోడ్ల పనులు క్యాన్సిల్ చేశారని,ఇప్పుడు ఆ పనులు చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు.